

ప్రజా

# రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -361 పేజీలు - 04 వెల - 06/-

సోమవారం 7 ఏప్రిల్ 2025


## సాంకేతికత-సంప్రదాయాల

# సమ్మేళనం



### పాంబన్ వంతెనను ప్రారంభించిన మోదీ..

- తమిళంలో సంతకం చేయరేం?
- ఇదేనా..మీ భాషాభిమానం?
- ఎంబిబిఎస్ వంటి వైద్యవిద్య
- కోర్సుల్లో తమిళ భాషను
- ప్రవేశపెట్టి ప్రోత్సహించాలి
- స్టాలిన్ సహా డిఎంకె నేతలపై
- ప్రధాని నరేంద్ర మోడీ విసుర్లు
- తమిళనాడు సీఎం గైర్హాజరు

**చెన్నై, ఏప్రిల్ 06-(రిపబ్లిక్ న్యూస్)** : తమిళనాడు అభివృద్ధికి కేంద్రం ఎంతో చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. అయినా అకారణంగా ఏడవడం కొందరికి అలవాటుగా మారిందని విమర్శించారు. 'వారు ఏడుస్తూనే ఉంటారు. మనమేమీ చేయలేం' అని తమిళనాడు సీఎం స్టాలిన్ అండ్‌కోపై ధ్వజమెత్తారు. అలాగే తనకు ఎంతో మంది తమిళనాడు నేతలు లేఖలు రాస్తుంటారని.. ఒక్కరు కూడా తమిళంలో సంతకం చేయడం లేదని ఆక్షేపించారు. శ్రీలంక పర్యటన ముగించుకుని ఆదివారం మధ్యాహ్నం వాయుసేనకు చెందిన ప్రత్యేక హెలికాప్టర్‌లో నేరుగా రామనాథపురం జిల్లా



మండపం వచ్చిన ప్రధాని.. పాంబన్ సముద్ర వంతెనను లాంఛనంగా ప్రారంభించారు. వంతెన పై నుంచి రైలుకు, కింది నుంచి నౌకా రవాణాకు కూడా పచ్చజెండా ఊపారు. అంతేగాక రాష్ట్రంలో రూ.8,300 కోట్ల విలువైన వివిధ రైలు, రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. మిగతా 3లో..

## ఏపీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

# కోడింగ్‌పాఠాలు

- మూడు జిల్లాల్లో ముగిసిన తొలి ఏడాది శిక్షణ
- అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ సహకారంతో విద్యార్థులకు కంప్యూటర్ నైపుణ్యాలు
- విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టు



**అమరావతి, ఏప్రిల్ 06-(రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ నైపుణ్యాలను నేర్పించేందుకు ఈ-కామర్స్ దిగ్గజ సంస్థ అమెజాన్ ఏపీలో చేపట్టిన పైలట్ ప్రాజెక్టు విజయవంతంగా ముగిసింది. మూడు జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ (ఏఈఎఫ్) శిక్షణ అందించింది. గతేడాది దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించగా.. ఆంధ్రప్రదేశ్ లో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టింది. ఈమేరకు సమగ్రశిక్ష, లీడర్‌షిప్ ఫర్ ఈక్విటీ, క్వెస్ట్ అలయన్స్ అనే స్వచ్ఛంద సంస్థలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.ఈ మూడు జిల్లాల్లో 248 మందికిపైగా ఉపాధ్యాయులు, 7,381 మంది విద్యార్థులకు కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతులలో నేర్పించింది. ఈ శిక్షణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులను గుర్తించి విశాఖపట్నంలో హ్యాకథాన్‌ను నిర్వహించారు. విజేతలకు ల్యాప్‌టాప్, ట్యాబ్‌లు, టీవీలను బహుమతులుగా ఇచ్చి ప్రోత్సహించారు. కాగా, రాబోయే మూడు సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా 5 వేల మంది ఉపాధ్యాయులకు, 50 వేల మంది విద్యార్థులకు ఏఐ, కోడింగ్ నైపుణ్యాలను నేర్పించాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఏఈఎఫ్ రాష్ట్ర సమన్వయకర్త మాధవీలత తెలిపారు.

## జలవివాదంపై

# గట్టి వాదనలు

- నీటి వాటాలపై ఏపీతో గట్టిగా తేల్చుకునేందుకు సిద్ధమైన తెలంగాణ
- సుదీర్ఘకాలంగా తెలంగాణ, ఏపీ మధ్య నీటి వాటాలపై వివాదం
- సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తో మంత్రి ఉత్తమ్ కుమార్ భేటీ
- అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ




2లో

# అమెరికాతో మాట్లాడండి

### రొయ్యలకు సుంకం మినహాయించేలా చూడండి

- 27% దిగుమతి సుంకంతో ఆక్వాకు నష్టం
- ఆక్వా రైతాంగానికి అండగా నిలవాలి
- ఏపీ జీడీపీలో మత్స్యరంగం కీలకం
- కేంద్ర మంత్రి గోయల్‌కు సీఎం బాబు లేఖ



**అమరావతి, ఏప్రిల్ 06-(రిపబ్లిక్ న్యూస్)** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధానికి తెరలేపడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు మొదలయ్యాయి. ఎక్కడో ఉన్న ట్రంప్ విధించిన సుంకాల కారణంగా ఇక్కడ ఏపీలోని ఆక్వారంగం కూడా ప్రభావితమవుతోంది. దీనిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆయన నేడు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు లేఖ రాశారు.భారత్‌పై అమెరికా 27 శాతం సుంకం విధింపు కారణంగా దేశీయ ఆక్వా రైతులు నష్టపోతున్నారని తన లేఖలో పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వం విధిస్తున్న అధిక సుంకాలను తగ్గించాలని,



తద్వారా ఆక్వా ఉత్పత్తులకు మినహాయింపు కల్పించాలని ఆయన ఆ లేఖలో కోరారు. అధిక టారిఫ్ ల వల్ల మన ఆర్డర్లను ఇతర దేశాలు రద్దు చేసుకుంటున్నాయని, దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోల్డ్ స్టోరేజిల్లో నిల్వ చేయడానికి కూడా స్థలం లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర జీడీపీలో మత్స్యరంగం ఒక ముఖ్యమైన భాగమని గుర్తు చేస్తూ, ఈ సంక్షోభ సమయంలో ఆక్వా రైతులకు అండగా ఉండాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఆక్వా రైతులు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చిన చంద్రబాబు, ఈ సమస్యను పరిష్కరించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు, రేపు అల్లూరి జిల్లాలో

# డిప్యూటీ సీఎం పర్యటన



**పాడేరు/అమరావతి, ఏప్రిల్ 06-(రిపబ్లిక్ న్యూస్)** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమ, మంగళవారాలు అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి విమానంలో బయలుదేరి 8గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గంలో అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం చాపరాయికి 11గంటలకు చేరుకుంటారు. దీనికి అవతల వైపున సుమారు 3కిలోమీటర్ల దూరంలో ఉన్న పెదపాడు గ్రామాన్ని సందర్శించి, రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, అక్కడే బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడినుంచి డుంబ్రిగుడకు చేరుకుంటారు. అల్లూరి జిల్లాకు మంజూరు చేసిన సుమారు 200 రోడ్ల నిర్మాణాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. తర్వాత అరకులోయ వెళ్లి ఏపీటీడీసీ హరిత రిసార్ట్స్‌లో రాత్రి బసచేస్తారు. మరుసటి రోజు(మంగళవారం) ఉదయం 10 గంటలకు అరకులోయ మండలం సుంకరమెట్ట సమీపంలోని కాఫీ తోటలకు చేరుకుని, అటవీ శాఖ చెక్కలతో నిర్మించిన కాలిబాట వంతెనను ప్రారంభిస్తారు. అనంతరం రోడ్డు మార్గంలో పవన్ విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు చేరుకొని ఎకో టూరిజంపై అధికారులతో సమీక్షిస్తారు.

## సన్నబియ్యం పంపిణీ పథకంతో

# పేదవారి కళ్లలో ఆనందం

- ఈ పథకానికి ప్రజల నుంచి మంచి స్పందన
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- భద్రాద్రి జిల్లా సారపాకలోని గిరిజన లబ్ధిదారు ఇంట్లో సన్నబియ్యంతో భోజనం
- ఆ కుటుంబానికి కొత్తవస్త్రాల అందజేత సీఎంతో పాటు భట్టి , తుమ్మల, పొంగులేటి

**బూర్గంపాడు,, ఏప్రిల్ 06-(రిపబ్లిక్ న్యూస్)**

రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ పథకంతో పేదవారి కళ్లలో ఆనందం చూశానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పేదవాడి ఇంట్లో సన్నబియ్యంతో అన్నం రుచిని స్వయంగా చూడడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ



పథకానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, 80 శాతానికి పైగా బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనారిటీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలోని ముత్యాలమ్మపేటకు చెందిన ఆదివాసీ కుటుంబం, సన్నబియ్యం లబ్ధిదారు బూరం శ్రీనివాసరావు ఇంట్లో సీఎం రేవంత్‌రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి భోజనం చేశారు.

## కమనీయంగా

# కోదండ రాముడి కళ్యాణం

- మహానందిలో వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు
- కళ్యాణం వీక్షించిన భక్తజనం
- పుష్పాలంకరణతో ఆకట్టుకున్న రామాలయం

**మహానంది, ఏప్రిల్ 6,(రిపబ్లిక్ న్యూస్):** శివకేశవుల నిలయమైన మహానంది పుణ్యక్షేత్రంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కల్యాణోత్సవంలో భాగంగా ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, పీఠార్చన, కంకణ ధారణ, యజ్ఞోపవీత సమర్పణ, సుముహూర్తం, మాంగళ్య ధారణ, తలంబ్రాలు, మొదలైన పూజా క్రతువులతో సీతారాముల కళ్యాణం కమనీయంగా సాగింది. నంద్యాల మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి పి. వాసు,



తనుజా దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. మరో దాత నంద్యాలలోని ఏజీఎన్ జ్యువెలర్స్ అధినేత అవ్వారు గౌరీనాథ్, సరస్వతీ దంపతులు పూజల్లో పాల్గొన్నారు.

మిగతాది 2లో...

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి

### రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన నంద్యాల జిల్లా పోలీసులు

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆదేశాలు





**నంద్యాల క్రైం, ఏప్రిల్ 6, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జీవనోపాధికి వారు చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా పోలీస్ వారి సూచనలను బేఖాతరు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 06-(రిపబ్లిక్ న్యూస్)**

సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ యస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పరిధిలో ఉన్న ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం పొందగలరని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. నగర పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.



### శ్రీరామనవమి సంకల్పాగ్ నిర్మించిన సీతా రామాలయం నందు పూజలు ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులు . మంత్రి టిజి భరత్ దంపతులు





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 06(రిపబ్లిక్ న్యూస్)**

పవిత్ర తుంగభద్రా నది తీరాన, స్థానిక సంకల్పాగ్ నందు శ్రీ టీజీ వెంకటేష్, టీజీ రాజ్యలక్ష్మి దంపతులు, టీజీ భరత్, టీజీ శిల్ప దంపతులు ప్రజల కొరకు నూతనంగా నిర్మించిన సీతారామలయం నందు శ్రీరామనవమి పండుగ సందర్భంగా టీజీ వెంకటేష్ దంపతులు, టిజి భరత్ దంపతులు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈనెల 10, 11, 12 తేదీలలో జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఎంతో భారీగా జరగనుంది. ఈ ముగింపు కార్యక్రమానికి ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని భగవంతుని కటాక్షాన్ని, ఆశీస్సులను పొందాలని టీజీవి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## శ్రీరాముల దేవాలయాలు , శోభయాత్రలకు పటిష్ఠ బందోబస్తు.





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 0 6 (రిపబ్లిక్ న్యూస్)** శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఆదివారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులకు గట్టి భధ్రత , ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో కర్నూలు జిల్లా పోలీసులు ఆయా పోలీసుస్టేషన్ ల పరిధులలోని దేవాలయాల దగ్గర గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అదే విధంగా కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూలు ఒన్ టౌన్ సిఐ రామయ్య నాయుడు ఆధ్వర్యంలో కర్నూలు ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని తెలుగు గేరి నుండి శ్రీరాముల వారి శోభయాత్ర బయలు దేరి రంగరాజ్ గేరి, మెయిన్ బజార్ మీదుగా బాదం మసీదు, పూల బజారు, చౌక్ బజార్, గడియారం హాస్పిటల్ , మించిన్ బజార్ , బొంగుల బజార్ తిరిగి తెలుగు గేరి కి చేరింది. శ్రీరాముల వారి శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టారు.

## జలవివాదంపై గట్టి వాదనలు

### నీటి వాటాలపై ఏపీతో గట్టిగా తేల్చుకునేందుకు సిద్ధమైన తెలంగాణ

కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్‌తో నెలకొన్న వివాదంపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఏపీ తన వాటాకు మించి నీటిని వాడుకుంటుందనే ఆరోపణల నేపథ్యంలో, కృష్ణా ట్రిబ్యునల్‌లో గట్టిగా వాదనలు వినిపించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా చర్చలు జరిపారు. హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో జరగనున్న విచారణలో తెలంగాణ తన వాదనను బలంగా వినిపించేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా నీటి పంపకాల విషయంలో స్పష్టత రాకపోవడంతో, తెలంగాణ ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది.

### శ్రీరాముని పాలన మాదిరిగానే

# మా ఎన్డీయే ప్రభుత్వ పాలన..

### రాష్ట్ర మంత్రి టి.జి భరత్





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 06 (రిపబ్లిక్ న్యూస్)** శ్రీరాముని పాలన ఏ విధంగా ఉండేదో అదే విధంగా తమ ఎన్డీయే ప్రభుత్వ పాలన ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. శ్రీరామనవమి పురస్కరించుకుని నగరంలోని ఆలయాలను ఆయన సందర్శించారు. లేబర్ కాలనీ, కప్పల్ నగర్, వెంకటరమణ కాలనీ, సీతారామ్ నగర్, శ్రీరాం నగర్, అరోరా నగర్, బిర్లాగడ్డ, బుధవారపేట, బాబూజీ నగర్, దండగేరి, రాంబొట్ల దేవాలయం, జొహరాపురం, కొత్తపేట ప్రాంతాల్లోని ఆలయాలను సందర్శించి సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు భోజనం స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. ప్రజలకిచ్చిన హామీలన్నీ నెరవేర్చి రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వంపై రాములవారి ఆశీస్సులు ఉండాలన్నారు. అయోధ్యలో రాముని ఆలయం నిర్మాణం పూర్తైన ఈ తరంలో మనం పుట్టడం మన అదృష్టమన్నారు.

### ఉదయం 9-30 నుండి మ.12-30 గం.ల

## వరకే అర్జీల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్ 06, రిపబ్లిక్ న్యూస్ :-**

వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 9-30 నుండి మ.12-30 గంటల వరకే అర్జీల స్వీకరణ పూర్తి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో నేడు కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉ.9-30 గంటలకే ప్రారంభించి మ.12-30 గంటలకు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలందరూ గమనించి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### వైభవంగా నంద్యాల శ్రీత్యాగరాజస్వామి దేవస్థానము నందు

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం.

**నంద్యాల, ఏప్రిల్ 6, రిపబ్లిక్ న్యూస్ :** స్థానిక నంద్యాల పట్టణం స్టేట్ బ్యాంక్ కాలనీ లో వెలసిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజస్వామి దేవస్థానము నందు స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు చైత్ర మాసం శుద్ద నవమి 06-04-2025వ తేది ఆదివారం ఉదయం 11గం" 30 ని" లకు మిధునలగ్న శుభ పుష్కరాంశము నందు నంద్యాల జిల్లా నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంస్కృతిక సంక్షేమ సంఘం మరియు ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం చైర్మన్ ఊడుమాల్పురం మల్లుగాళ్ళ సుబ్బరాయుడు, వీరి సతీమణి మాజీ శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఊడుమాల్పురం మల్లుగాల్ల



విజయలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ ఊడుమాల్పురం మల్లుగాళ్ళ సుబ్బరాయుడు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా శ్రీ సీతారామ కళ్యాణము, అంతేకాకుండా మహాశివరాత్రి సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం, ప్రతి పండగకి దైవ కార్యక్రమాలు మరియు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ సంవత్సరం శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించుటకు భవనాశి సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులందరికీ మధ్యాహ్నం 1:30 ని" అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంకాలం గ్రామోత్సవంలో భాగంగా శ్రీ సీతారాముల లక్ష్మణ హనుమత్ సమేత ఉత్సవమూర్తులను పట్టణ పురవీధుల గుండా మేళ తాళాలతో భాజా భజంత్రీలతో,ఊరేగింపులతో చూచువారికి కనుల పండుగగా కార్యక్రమం నిర్వహించి, పానకం వడపప్పు తీర్థ ప్రసాదాలు చూచువారికి కనుల పండుగగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రామ మద్దయ్య, శీనయ్య, బాంబే వెంకటేశ్వర్లు, శేఖర్,చిందుకూరు శ్రీనివాసులు, తిరుపతయ్య, ఏఈ సుబ్రహ్మణ్యం, వేలాది సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కమనీయంగా కోదండరాముడి కళ్యాణం

(మొదటి పేజి తరువాయి)

వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని, ఉప ప్రధానార్చకులు వనిపెంట జనార్ధనశర్మ. ముఖ్య అర్చకులు వనిపెంట ప్రకాశం శర్మ, ఆర్చకులు, పండితులు సీతారాముల వారి కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా జరిపించారు. కళ్యాణ ఉత్సవంలో ఆలయ ఏఈఓ ఎరమల మధు, ఆలయ ఇన్స్పెక్టర్లు నాగమల్లయ్య, సుబ్బారెడ్డి, ఏఈ శ్రీనివాసులు యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు. కల్యాణం అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు పానకం, వడపప్పు ప్రసాదాలు పంపిణీ చేశారు.



**హనుమద్వాహనంపై సీతారాముల గ్రామోత్సవం:** ఉదయం కళ్యాణం అనంతరం సాయంత్రం సీతాసమేత రాముల వారు హనుమద్వాహనంపై కొలువుతీర్చి విశేషంగా అలంకరించారు. అలంకార



పూజలు, హారతులు, బలిహరణ పూజల అనంతరం మహానందిలో స్వామి, అమ్మ వార్ల గ్రామోత్సవం కన్నులపండుగగా సాగింది. భక్తులతో పాటు స్థానికులు స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు.

# వృద్ధిరేటులో ఏపీ కి రెండో స్థానం

### తలసరి ఆదాయంలో మూడో స్థానం

### కేంద్ర గణాంకాల శాఖ నివేదిక

### రాష్ట్రం గాడిన పడింది

### ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్ 'ఎక్స్'లో చంద్రబాబు హర్షం

### జగన్ హయాంలో వృద్ధి రేటు 6.19 శాతమే

అమరావతి, ఏప్రిల్ 6 : గత ఆర్థిక సంవత్సరం(2024-25)లో జీఎస్‌డీపీ వృద్ధిరేటులోనూ, తలసరి ఆదాయం పెరుగుదలలోనూ రాష్ట్రం విశేషంగా రాణించిందని కేంద్రం వెల్లడించింది. 8.21 శాతం వృద్ధి రేటుతో రాష్ట్రం రెండో స్థానంలో, తలసరి ఆదాయం వృద్ధిలో



మూడోస్థానంలో నిలిచినట్లు కేంద్ర గణాంకాలు-కార్యక్రమాల అమలు శాఖ (ఎంవోఎస్‌పీఐ) తెలిపింది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రం గాడిలో పడిందని, ఆత్మవిశ్వాసం పెంచేలా ఫలితాలు వస్తున్నాయని ఆదివారం 'ఎక్స్'లో తెలిపారు. 'ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్' అని వ్యాఖ్యానించారు. కేంద్రం నివేదిక ప్రకారం.. వైసీపీ హయాంలో 2023-24లో వృద్ధిరేటు కేవలం 6.19 శాతమే ఉండగా.. 2024-25లో 8.21 శాతం సాధించి దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. ఒక్క ఏడాదిలోనే 2.02 శాతం పెరిగింది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, ఇంధన రంగం సహా పలు రంగాల్లో తీసుకొచ్చిన విధానాలతో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని సీఎం తెలిపారు. ఇది రాష్ట్ర ప్రజల సమష్టి విజయమంటూ అందరికీ అభినందనలు తెలిపారు. బంగారు భవిష్యత్ కోసం కలిసి ప్రయాణాన్ని కొనసాగిద్దామని పిలుపిచ్చారు. 2024-25లో రాష్ట్రం 8.21 శాతం వృద్ధిరేటుతో రూ.8.65 లక్షల కోట్ల జీఎస్‌డీపీని సాధించిందని కేంద్రం తన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుత ధరల ప్రకారం 12.02 శాతం వృద్ధిరేటుతో రూ.15.93 లక్షల కోట్ల జీఎస్‌డీపీ నమోదైంది. ఈ విభాగంలో 5వ స్థానంలో నిలిచింది. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 15.41 శాతం వృద్ధిరేటు నమోదైంది.

# శ్రీరాముని జీవితము తరతరాలకు ఆదర్శం

## కర్నూలు సూర్యనారాయణ దేవాలయ చైర్మన్ రామకృష్ణ








**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 06(రిపబ్లిక్ న్యూస్)** కర్నూల్ శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శం అని కర్నూల్ సూర్యనారాయణ దేవాలయ చైర్మన్ రామకృష్ణ పేర్కొన్నారు.

ఆదివారం కర్నూల్ నగరంలోని సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన శిల్పకళ శోభితమైన కళ్యాణ మండపంలో ఒకవైపు శ్రీ సీతారాముల కళ్యాణ జరుగుతుండగా.. మరోవైపు భక్తుల శ్రీరామ, జయ రామ ద్వానాలతో మార్మోగింది. పెళ్లిపీటలపై ఆశీను లయ్యారు. తర్వాత వేద పండితులు, అర్చక స్వాములు కళ్యాణ తంతును ప్రారంభించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించి రామయ్యకు అభిముఖంగా సీతమ్మ వారిని ఆసీనులను చేశారు. అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి తిలకించేందుకు కర్నూలు నగరంలో పెద్ద ఎత్తున భక్తుల తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.




సాయంత్రం సీతారాముల శుభ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పండితులు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# క్రమం తప్పకుండా సైక్లింగ్ చేయాలి

## - ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 0 6 (రిపబ్లిక్ న్యూస్)** దేనందిక జీవితంలో ప్రతిరోజు సైక్లింగ్ చేస్తే ఫిట్నెస్ తో పాటు ఆరోగ్యం లభిస్తుందని ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్సురుద్దీన్ అన్నారు. ఆదివారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ( శాయి), జిల్లా పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కొండారెడ్డి బురుజు నుంచి సైక్లింగ్ ర్యాలీ ని శాయి సెంటర్ ఇన్చార్జ్ చంద్రశేఖర్ తో కలిసి సిఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మన్సరుద్దీన్ మాట్లాడుతూ ప్రజలను చైతన్యం చేయడం కోసం స్పోర్ట్స్ అత్తారింటి ఆఫ్ ఇండియా కర్నూలు శాఖ ఆధ్వర్యంలో గత ఎనిమిది వారాలుగా సైక్లింగ్ ఆదివారాల పేరుతో కార్యక్రమాలను నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. సెంటర్ ఇంచార్జ చంద్రశేఖర్ మాట్లాడుతూ శాయి ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం ప్రజలలో చైతన్యం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ ర్యాలీ 20 మంది పోలీసులతో పాటు శాయి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ కొండారెడ్డి బురుజు నుంచి








ప్రారంభమై ఓల్డ్ కంట్రోల్ రూమ్ నుండి ఎస్వీ కాంప్లెక్స్ మీదుగా కర్నూలు ఔట్ డోర్ స్టేడియం కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ హుస్సేన్, సైక్లింగ్ కోఆర్డినేటర్ టైక్వాండో శిక్షకుడు కార్తికేయన్, హ్యాండ్ బాల్ శిక్షకుడు జతిన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# కోల్స్ ఆనందాపురం గ్రామంలో కొత్త బోర్ కు శ్రీకారం చుట్టిన గ్రామ సర్పంచ్ నాయిని. సావిత్రమ్మ.





**పాములపాడు ఏప్రిల్ 6 రిపబ్లిక్ న్యూస్:-**పాములపాడు మండలంలోని, మన జూటూరు గ్రామ పంచాయతీ, కోల్స్ ఆనందపురం గ్రామంలో కొత్త బోర్ కు గ్రామ సర్పంచ్ నాయిని సావిత్రమ్మ తరపున నాయిని.మద్దిలేటి, నాయిని ఉపేంద్ర లు శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాయిని.సావిత్రమ్మ, నాయిని ఉపేంద్ర, నాయిని.మద్దిలేటి లు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కోల్స్ ఆనందాపురం గ్రామంలో ప్రజలకు ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా కొత్త బోర్ వేసి, మోటారు బిగించి, పైపులు ద్వారా నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కొత్త బోరులో నీలఊట బాగా పడి నీళ్లు పుష్కలంగా పారలి పారతుండడంతో గ్రామ ప్రజలలో ఆనందోత్సవాలు వెల్లివిరిసాయన్నారు. జూటూరు గ్రామపంచాయతీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు

### .సీతారాముల కల్యాణాన్ని తిలకించి, ప్రత్యేక పూజలు ఆ చేసిన ఎం.పి



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 0 6 (రిపబ్లిక్ న్యూస్):** సీతారాముల ఆశీసులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ఆకాంక్షించారు.. తన సొంత గ్రామమైన కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో ని శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి సీతారాముల కల్యాణాన్ని తిలకించిన ఎం.పి, అనంతరం స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు...ఎన్ని కష్టాలు వచ్చినా ఏనాడు ధర్మాన్ని వీడని శ్రీ రాముడి జీవితం అందరికి ఆదర్శనీయమన్న ఎం.పి నాగరాజు , ఆయన చూపిన ధర్మ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు...ఈ కార్యక్రమంలో ఎం.పి వెంట గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు..

# రెండు భారీ వృక్షాలను పరిరక్షించిన కృష్ణనగర్ వాసులు





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 06(రిపబ్లిక్ న్యూస్)** వృక్షో రక్షితి రక్షితః అన్న సామెతను కర్నూలు కృష్ణ నగర్ వాసులు నిజం చేశారు. కర్నూలు నగరంలోని కృష్ణ నగర్ ప్రధాన రోడ్డుపై 60 సంవత్సరాలుగా రావి చెట్టు, వేపచెట్టు ఉన్నాయి. వీటికి ప్రతి రోజు పూజలు చేసే వారు. చెట్టు యాజమాని ప్రసాద్ శర్మ తన స్థలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పెంచుకున్న చెట్టును తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడంతో వాటిని సురక్షితంగా ఇతర ప్రదేశంలో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కర్నూలు సమీపంలోని పంచలింగాల గ్రామం వద్ద ఉన్న గోశాలలో రెండు చెట్లను ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించారు. ఖర్చుతో కూడుకున్న పని అయినా చెట్లను పరిరక్షించాలని ఈకార్యక్రమానికి ముందుకు వచ్చామని వారు తెలిపారు. ఫారెస్ట్ అధికారుల పర్యవేక్షణలో చెట్లను తరలిస్తున్నామని వారు తెలిపారు. చెట్లు ను తొలగించి మరో చోట ఏర్పాటు చేయడంతో స్థానికులు వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రసన్న కుమార్. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్. రమణారెడ్డి,హరికృష్ణ, కృష్ణ, రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు పన్ను చెల్లింపునపై 5% రాయితీ

## - నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 06-(రిపబ్లిక్ న్యూస్)** నగరంలో ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించి 5% రాయితీ పొందాలని నగర ప్రజలకు కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. 2025-26వ అర్ధ, రెండవ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భవనాలు ఖాళీ స్థలం పన్నులను ఈనెల 30 లోగా చెల్లిస్తే 5% పన్ను రాయితీ వర్తిస్తుందని, మే నుండి ఎటువంటి రాయితీ వర్తించదని పేర్కొన్నారు. నగరపాలక కార్యాలయంలో, మీ సేవ, ఆన్‌లైన్ కేంద్రాల్లో, స్థానిక సచివాలయాల్లో పన్నులు చెల్లించవచ్చుని, నగర ప్రజలు సదవకాశాన్ని ఉపయోగించుకొని, నగదు ఆదా చేసుకోగలరని సూచించారు. ఆదివారం మధ్యాహ్నం నుండి నూతన ఆర్థిక సంవత్సర పన్ను డిమాండ్ జనరేట్ అయిందని, పన్నులు చెల్లిస్తేనే నగరాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన సాధ్యమైవుతుందని కమిషనర్ ఉద్ఘాటించారు.



### బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**హాజరైన నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా..**
**రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**









**బనగానపల్లె, ఏప్రిల్ 06, రిపబ్లిక్ న్యూస్ :-** సకల గుణాభి రాముడు.. పితృ వాక్య పరిపాలకుడు.. ఏకపత్ని వ్రతుడు.. కష్టాలకు ఎదురు ఎదురొడ్డి నిలిచిన మహనీయుడు.. అయోధ్య నేలిన శ్రీరామచంద్రుడు.. అని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఎన్ని యుగాలు గడిచినా శ్రీరాముడి జీవితం సర్వదా ఆదర్శప్రాయం.. ఒకే మాట.. ఒకే బాణం.. ఒకే సహధర్మచారిని.. ఇదే రాముని విధానం.. అందరికీ ఆచరణీయమని మంత్రి పేర్కొన్నారు.. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు..

శ్రీరామ నవమి సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి - బీసీ ఇందిర రెడ్డి దంపతులు మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో, బనగానపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోఆదివారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవము వేలాది మంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా, కనుల విందుగా జరిగింది..

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా తదితర అధికారులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. ఈ మహోత్సవానికి బనగానపల్లి వ్యాప్తంగా భారీ ఎత్తున జన సందోహం తరలివచ్చి శ్రీ



సీతారాముల కళ్యాణం తిలకించి.. భక్తిశ్రద్ధలతో తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది..